'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోండి

ప్రొద్దుటూరు : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. మున్సిపాలిటీలోని 39వ సచివాలయం పరిధిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో పాటు 11 రకాల పత్రాలను అందిస్తోందన్నారు. జాప్యం లేకుండా దరఖాస్తు వెంటనే వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి సర్టిఫికెట్లను ఇస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, కౌన్సిలర్ మీగడ దీప్తి చంద్రశేఖర్‌రెడ్డి, కమిషనర్ వెంకటరమణయ్య, పాల్గొన్నారు.

ఇంటి ముంగిటే సమస్యల పరిష్కారం

మైదుకూరు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రజల ఇంటి ముంగిటకే ప్రజా ప్రతినిధులు, అధికారులు వచ్చి సమస్యలను పరిష్కరిస్తున్నారని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని విశ్వనాథపురంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ చిన్న పనైనా మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు సంక్షేమ పథకాలు పొందేందుకు అవసరమైన సర్టిఫికెట్లు ప్రజల వద్దకే వచ్చి ఇస్తున్నారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కౌలు రైతులకు, ప్రజలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.


ప్రొద్దుటూరు : సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి


మైదుకూరు : కౌలు రైతుకు కార్డు అందిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

రాజుపాళెంలో..

రాజుపాళెం : రాజుపాళెంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ షాజియా, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇంద్రసేనారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ, తహసీల్దార్ ఇందిరారాణి, ఈఓపీఆర్డీ ఆలీఖాన్, పంచాయతీ కార్యదర్శి విజయమ్మ లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సయ్యదు స్నీసా, వీఆర్‌ఓ కృష్ణమూర్తి, ఏపీఓ గంగయ్య, ఏపీఎం జయరాజు, సచివాలయ కన్వీనర్ వెలవలి శేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో..

పోరుమామిళ్ల : సిద్దవరం సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న సురక్ష సభ నిర్వహించారు. జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సీయం బాషా, సచివాలయాల మండల కన్వీనర్ రమణారెడ్డి 150 మందికి ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మీదేవి, సర్పంచ్, ఉపసర్పంచ్, తహసీల్దారు, ఎంపీడీఓ, అధికారులు, పాల్గొన్నారు.

కాశినాయనలో..

కాశినాయన : మండలంలోని సావిశెట్టిపల్లె గ్రామ సచివాలయ ఆవరణలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ పోలమ్మ, ఎంపీడీఓ మైథిలి లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్యఆచారి, తహసీల్దారు రామచంద్రుడు, ఈఓపీఆర్డీ ముజఫర్‌రహీమ్, సర్పంచ్ ప్రసాద్, ఎంపీటీసీ ఓబులేశ్వరి, వైఎస్సార్‌సీపీ నాయకులు, పాల్గొన్నారు.

దువ్వూరులో..

దువ్వూరు : మండల పరిధిలోని ఎర్రబల్లె గ్రామ సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ రమకుమారి దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిఫికెట్లను, రైస్ కార్డులు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు చౌడూర్ మదార్‌బీ, కాసా సుజాత, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటసుబ్బారెడ్డి, మదార్‌వల్లి, పాల్గొన్నారు.

కలసపాడులో..

కలసపాడు : బుధవారం మండలంలోని లింగారెడ్డిపల్లెలో సచివాలయ ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల స్పెషలాఫీసర్ మురళీధర్‌రెడ్డి 220 మందికి వివిధ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, సుదర్శన్, చిత్తారాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ గుర్రమ్మ, బాలవెంకటరెడ్డి, కె.రంగారెడ్డి, ఎంపీడీఓ మహబూబ్‌బీ, పాల్గొన్నారు.

చాపాడులో..

చాపాడు : మండలంలోని వెదురూరులో జరిగిన గ్రామసభలో తహసీల్దారు సుభానీ లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు.గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ రామోహన్‌రెడ్డి, సర్పంచ్ లలితమ్మ, మాజీ ఎంపీటీసీ ఎల్లారెడ్డి, పాల్గొన్నారు.

ఏజీపీగా సూర్యనారాయణరెడ్డి నియామకం



బద్వేలు అర్బన్ : బద్వేలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా బద్వేలుకు చెందిన ఊరిబిండి సూర్యనారాయణరెడ్డిని నియమిస్తూ బుధవారం లీగల్ అఫైర్స్, జస్టిస్ ప్రభుత్వ కార్యదర్శి జి.సత్యప్రభాకర్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన మూడేళ్ళ పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. న్యాయవాదిగా, బద్వేలు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా కొనసాగుతూ ప్రభుత్వ పరమైన అంశాల్లో అందిస్తున్న సేవలను గుర్తించి ఈ మేరకు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ సూర్యనారాయణరెడ్డి పేరును ప్రభుత్వానికి సిఫార్సు చేయడంతో ఆయనకు ఆ పదవి దక్కింది. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ, సీనియర్ న్యాయవాది దేవిరెడ్డి బ్రహ్మారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

స్కూటీని తప్పించబోయి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న బస్సు


దెబ్బతిన్న ఆర్టీసీ బస్సును క్రేన్‌తో తీసుకెళుతున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్ : స్థానిక కొర్రపాడు రోడ్డులోని రమణ మహర్షి స్కూల్ వద్ద స్కూటీని తప్పించబోయి ఆర్టీసీ బస్సు విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. బుధవారం మధ్యాహ్నం పర్లపాడు నుంచి ప్రొద్దుటూరుకు ఆర్టీసీ బస్సు వస్తుండగా పట్టణంలోని రమణ మహర్షి స్కూల్ సమీపంలో పైపుల ఫ్యాక్టరీ వైపు నుంచి ఓ స్కూటీ అకస్మాత్తుగా రోడ్డుపైకి వచ్చింది. స్కూటీని తప్పించబోయి బస్సు డ్రైవర్ వాహనాన్ని పక్కకు తిప్పాడు. దీంతో బస్సు మున్సిపాలిటీ వీధి లైట్ల కోసం నిర్మించిన సిమెంటు దిమ్మెను ఢీ కొంది. బస్సు వేగానికి విద్యుత్ స్తంభం విరిగి పడిపోయింది. బస్సు ముందు టైర్లు రెండూ ఊడిపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో ఆరుగురు మాత్రమే ప్రయాణికులు ఉండగా ఒకరిద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఆర్టీసీ డీఎం మల్లికార్జునరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రెండు టైర్లు ఊడిపోవడంతో క్రేన్‌ను తెప్పించి దాని సాయంతో బస్సును తీసుకెళ్లారు.

సంక్షేమ పాలనకే మళ్లీ పట్టం కట్టండి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు : రాష్ట్రంలో సంక్షేమపాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే మళ్లీ పట్టం కట్టాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రజలను కోరారు. బుధవారం ఆయన విశ్వనాథపురం పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని అక్కులాయపల్లె, గంగవరం, విశ్వనాథపురం గ్రామాల్లో ఆయన ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథకాల అందించిన లబ్ధిని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మైదుకూరు ప్రాంతంలో పండే కేపీ ఉల్లికి క్వింటాలకు రూ.5వేలు చెల్లించి రూ.కోట్లు నష్టం వచ్చినా ప్రభుత్వమే భరించి రైతులకు మేలు చేసిందన్నారు. కార్యక్రమంలో విశ్వనాథపురం సర్పంచ్ బండి లక్ష్మీ రమాదేవి, మండల మాజీ కోఆప్షన్ బండి నాగేంద్ర ప్రసాద్, మార్కెట్‌కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, సీనియర్ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మూలె సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గల్లా నరసింహారెడ్డి, నానుబాల వెంకటసుబ్బయ్య, గోశెట్టి లక్ష్మయ్య, బండి హరినాథ్, సర్పంచ్‌లు గౌస్ లాజం, బండి నాగేంద్ర బాబు, ఎంపీటీసీ ఇర్షాద్, తహసీల్దార్ అనురాధ, ఎంపీడీఓ ఏవీ రమణారెడ్డి, ఏఓ లక్ష్మీప్రసన్న, ఏపీఎం సుజాత, ఉపాధి ఏపీఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


మహిళలకు బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

దువ్వూరు : చింతకుంట పంచాయతీలోని అంబేడ్కర్ నగర్, సి.బయనపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, ఇన్‌చార్జి సర్పంచ్ కోగటం వీరారెడ్డి, ఎంపీటీసీలు ప్రతాప్‌రెడ్డి, ఖాదర్ బాషా, మండల కోఆప్షన్ ఖాదర్ బాషా, ఎస్సీ సెల్ కన్వీనర్ జేష్టాది రవి, నాయకులు వీరశేఖర్‌రెడ్డి, శివారెడ్డి, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, పాల్గొన్నారు.

అవినీతి గురించి సుధాకర్ యాదవ్ మాట్లాడటం హాస్యాస్పదం

మైదుకూరు : టీడీపీ హయాంలో కోట్ల అవినీతికి పాల్పడ్డ పుట్టా సుధాకర్ యాదవ్ అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరులోని కర్దీల వంక ఆధునీకరణ కోసం వేసిన అప్రోచ్ రోడ్డును పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ హయాంలో మున్సిపాలిటీలో రూ.కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. కమిషనర్లు, ఏఈ నరసింహులు, మున్సిపాలిటీ సిబ్బంది అంతా అవినీతికి పాల్పడిన వారేనన్నారు. బిల్లులు చేయకుండానే రూ.89 లక్షలు స్వాహా చేశారని ఆరోపించారు.

ఎర్ర చెరువు సుందరీకరణకు ఎమ్మెల్యే భూమి పూజ

పట్టణంలోని ఎర్రచెరువు సుందరీకరణకు బుధవారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఎర్రచెరువు పరిసరాల్లో, కట్టలపై అభివృద్ధి పనులు చేసేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల నుంచి రూ.1.15 కోట్లను కేటాయించారు.మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ షరీఫ్, సింగిల్ విండో చైర్మన్ మూలె సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, భూమిరెడ్డి సుబ్బరాయుడు, మైనారిటీ నాయకులు గౌస్, నాయబ్, మహిళా విభాగం అధ్యక్షురాలు కిరణ్మయి, కమిషనర్ వై.రంగస్వామి, ఏఈ నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

బద్వేలు అర్బన్ : మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ వి.విజయరామరాజు పేర్కొన్నారు. స్థానిక ఎన్జీవో కాలనీలో బద్వేలు, గోపవరం మండలాల స్వయం సహాయక సంఘాల సభ్యుల సహకారంతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చేయూత మహిళ మార్ట్‌ను బుధవారం ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును మహిళలు అందిపుచ్చుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ మాట్లాడుతూ మహిళ మార్ట్‌లలో సరుకులు తక్కువ ధరకే లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో జేసీ గణేష్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ రాహుల్‌మీనా, ఆర్డీఓ ఆకుల వెంకటరమణ, డీఆర్‌డీఏ పీడీ ఆనంద్‌నాయక్, చేయూత డీపీఎం బి.వి.సుబ్బారెడ్డి, సెర్ప్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ శ్రీనివాసులరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, పీఆర్‌ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, అడా చైర్మన్ గురుమోహన్, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ఆదిత్యారెడ్డి, తహసీల్దార్లు మధుసూదన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ఎంపీడీఓ నూర్జహాన్, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.


చేయూత మహిళ మార్ట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

అర్హుల చెంతకే సంక్షేమం

బద్వేలు అర్బన్ : అర్హత ఉండి ప్రభుత్వ పథకం అందని వారికి సైతం లబ్ధి చేకూర్చేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పథకం చేపట్టారని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ అన్నారు. శ్రీకృష్ణదేవరాయనగర్, విద్యానగర్ సచివాలయాలకు సంబంధించి బుధవారం మార్కెట్‌యార్డు ఆవరణలో జగనన్న సురక్ష గ్రామ సభ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లబ్ధిదారులకు ధృవీకరణపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, పీఆర్‌ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, అడా చైర్మన్ గురుమోహన్, సివిల్‌సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర్‌రామిరెడ్డి, శాప్ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, దేవసాని ఆదిత్యరెడ్డి, బంగారుశీనయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్లు గోపాలస్వామి, సాయిక్రిష్ణ, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, యద్దారెడ్డి, కౌన్సిలర్ సత్యం, కేశవరెడ్డి, మౌలాలి, షఫి, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, ఆర్‌ఐ ఖాజాహుస్సేన్ పాల్గొన్నారు.


లబ్ధిదారులకు ధృవీకరణపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

సర్పాల సయ్యాట

అట్లూరు : మండల పరిధిలోని మణ్యంవారిపల్లె గ్రామ సమీప పొలాల్లో బుధవారం రెండు సర్పాల సయ్యాట గ్రామస్తులకు కనువిందు చేసింది. గ్రామ శివారులోని పొలాల్లో రెండు భారీ సర్పాలు పెనవేసుకున్నట్లు ప్రజలకు తెలియడంతో పెద్దసంఖ్యలో జనం తరలివెళ్లి సయ్యాటను తిలకించారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

మైదుకూరు : ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు పెన్షన్ వర్తింపజేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ బుధవారం మైదుకూరు డిపోలో ఉద్యోగులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గ్యారేజీలో డిపో మేనేజర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌చార్జి మంజుల, వీఎస్ రాయుడు, మునయ్య, జీఎస్ రెడ్డి, నాగరాజు, అధికారులు సరోజమ్మ, జయమ్మ, ఉమాదేవి, జనరల్ ఏడీసీ ఎం.లక్ష్మయ్య, పుల్లయ్య పాల్గొన్నారు.


సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న డీఎం శ్రీనివాసరావు తదితరులు

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

ప్రొద్దుటూరు : 12వ వార్డులో రూ.35లక్షలతో చేపట్టనున్న సిమెంటు రోడ్డు, డ్రైనేజీ కాలువల పనుల నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైస్ చైర్మన్‌లు ఆయిల్ మిల్ ఖాజా, పాతకోట బంగారు మునిరెడ్డి, కౌన్సిలర్లు కమాల్‌బాషా, వడ్ల ఖలీల్, కోఆప్షన్ మల్లికార్జున ప్రసాద్ పాల్గొన్నారు.

బొంగు బజార్ వద్ద : కొత్తపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని బొంగుబజార్ వద్ద ఉన్న షంషూర్ మసీదు వీధిలో రూ.25లక్షలతో చేపట్టనున్న రోడ్డు, డ్రైనేజీ కాలువల పనులకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో 26వ వార్డు ఇన్‌చార్జి పాలగిరి ఖాజా, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత లేకుండా చూడండి

గోపవరం : ఆర్బీకేలలో విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా చూడాలని రాష్ట్ర ఉద్యాన సలహా మండలి సభ్యులు పుత్తాశివప్రసాద్‌రెడ్డి సూచించారు. బుధవారం బద్వేలులోని ఎన్జీవో హోంలో బద్వేలు వ్యవసాయ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్థక, సూక్ష్మ, నీటిశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నాగరాజ, చంద్రమోహన్‌రెడ్డి, అరవిందనాయక్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

చాపాడు : స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్లు బుధవారం ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని సన్మానించారు. కాంగ్రెస్ హయాంలో సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్లుగా పని చేస్తున్నవారిని టీడీపీ ప్రభుత్వం తొలగించింది. ఈ క్రమంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో సాక్షర భారత్ కో ఆర్డినేటర్లు తమ గోడును చెప్పుకున్నారు. చాపాడు, దువ్వూరు, మైదుకూరు, ఖాజీపేట మండల కో ఆర్డినేటర్లు నియమితులైన వెంకటసుబ్బారెడ్డి, ప్రసాద్, అన్వర్ బాషా, ఉమాదేవి ఎమ్మెల్యేను కలసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.